ChimataMusic.com
Patha Patala Parnasala

# ఓ ఓ ఓ.. హృదయం లేని ప్రియురాలా

చిత్రం: కన్నెమనసులు (1966)

పాడినవారు: ఘంటసాల

సంగీతం: కె.వి. మహదేవన్

గీత రచయిత:

---

పల్లవి:

ఓ ఓ ఓ.. హృదయం లేని ప్రియురాలా

ఓ ఓ ఓ.. హృదయం లేని ప్రియురాలా

వలపును రగిలించావు.. పలుకక ఊర్కున్నావు

ఏం కావాలనుకున్నావు.. వీడేం కావాలనుకున్నావు

ChimataMusic.com

ఓ ఓ ఓ..ఓ ఓ హృదయం లేని ప్రియురాలా

Patha Patala Parnasala

చరణం 1:

చిరుజల్లువలే చిలికావు.. పెనువెల్లువగా ఉరికావు

చిరుజల్లువలే చిలికావు.. పెనువెల్లువగా ఉరికావు

సుడిగుండముగా వెలిసావు.. అసలెందుకు కలిసావు.. నన్నెందుకు కలిసావు

ఓ ఓ ఓ..ఓ ఓ హృదయం లేని ప్రియురాలా

చరణం 2:

అగ్గివంటి వలపంటించి హాయిగ ఉందామనుకోకు

అగ్గివంటి వలపంటించి హాయిగ ఉందామనుకోకు

మనసు నుంచి మనసుకు పాకి.. ఆరని గాయం చేస్తుంది.. అది తీరని తాపం అవుతుంది

ఓ ఓ ఓ..ఓ ఓ హృదయం లేని ప్రియురాలా

<u>చరణం 3:</u>

నీ మనసుకు తెలుసు నా మనసు.. నీ వయసుకు తెలియదు నీ మనసు

నీ మనసుకు తెలుసు నా మనసు.. నీ వయసుకు తెలియదు నీ మనసు

రాయి మీటితే రాగం పలుకును.. రాయి కన్న రాయివి నీవు.. కసాయివి నీవు

ఓ ఓ ఓ..ఓ ఓ హృదయం లేని ప్రియురాలా

ChimataMusic.com
Patha Patala Parnasala